


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్

## కామారెడ్డి

శుక్రవారం 20 జూన్ 2025    5 పేజీలు









# అధికారుల ఇష్టా రాజ్యాంగ

# కామారెడ్డి మున్సిపాలిటీ

- గాడి తప్పిన పాలన
- అధికారులకు ఇన్‌ఛార్జి బాధ్యతలు
- పట్టణంపై తప్పుతున్న పట్టు
- అధికారుల నిర్లక్ష్యం
- సమన్వయం లేని సిబ్బంది
- కోరవడిన నాయకత్వ సమన్వయం

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

కామారెడ్డి పట్టణ మున్సిపాలిటీ రాష్ట్రంలోనే పేరేనిక గల మున్సిపాలిటీ, హైదరాబాద్ నగరానికి అతి సమీపంలో ఉన్న పట్టణం. జిల్లా కేంద్రంగా ఏర్పడిన తరువాత కామారెడ్డి మున్సిపాలిటీలో పలు వ్యాపార, వాణిజ్య సంస్థలు పెరిగిపోయాయి. అలాగే వివిధ కట్టడాలు, నిర్మాణాలతో కామారెడ్డి సిటీని తలపిస్తుంది.



2లో



## జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా

# ముందస్తు చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీన్ 2025 పై జిల్లా స్థాయి వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభంమై నందున అపరిశుభ్రవాతావరణంలో వ్యాధికారక క్రీములు అభివృద్ధి చెంది వ్యాధులను వ్యాపింపాచేస్తాయని అధికారులు అప్రమత్తంగా ఉండి వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా గ్రామాలు, పట్టణాలలో క్రమం తప్పకుండా శానిటేషన్ డ్రైవ్ నిర్వహించలన్నారు. అపరిశుభ్ర వాతావరణంలో నీరు నిల్వ ఉండడం వలన దోమలు పెరిగి మనుషులను (మిగతా 2లో)

## 39వ ఎడిషన్ ఒలంపిక్‌డే రన్

# 2025 ఆధ్వర్యంలో ర్యాలీ

### - పాల్గొన్న ఏఎస్పీ చైతన్య రెడ్డి

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ఆదేశానుసారంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కమిటీ చైర్మన్ కైలా శ్రీనివాసరావు కన్వీనర్ నల్లవెల్లి కరుణాకర్‌రెడ్డి కో కన్వీనర్ రంగా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులందరూ కలిసి ఒలంపిక్‌డే రన్‌ను స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నుండి ఈ కార్యక్రమం ప్రారంభమై స్థానిక ఇందిరాగాంధీ స్టేడియం వరకు ముగింపు రూట్ మ్యాప్‌ను ఏర్పడం ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రారంభించుటకు ముఖ్య అతిథిగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి ఆర్డిఓ వీణ

(మిగతా 2లో)





## కుల సంఘాలు మరింత

# బలోపేతం కావాలి

### - ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

సూర్య- బిక్కనూర్

గ్రామాలలో కుల సంఘాలు మరింత బలోపేతం కావాలని, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చెప్పారు. ఆయా కుల సంఘాల సభ్యులు ఐక్యమత్యంతో సంఘాలను బలోపేతం చేసుకుంటే ఆర్థిక అభివృద్ధి సాధిస్తారన్నారు. గురువారం మండలంలోని జంగంపల్లిలో 10 కుల సంఘాలకు తన సొంత నిధులతో చేసిన పనులకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మండలంలో అన్ని కుల సంఘాలకు తన వంతు సహాయం చేశానన్నారు. ఈ సందర్భంగా ఆయా కుల సంఘాల పెద్దలు ఎమ్మెల్యేను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కుల సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారుల ఇష్టా రాజ్యాంగ కామారెడ్డి మున్సిపాలిటీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



అయితే కామారెడ్డి గతంలో 33 వార్డులతో ఉన్న మున్సిపాలిటీ ని 49 వ వార్డులుగా పరిధి పెంచారు. దాదాలు పట్టణంలో లక్ష జనాభాతో నగరంలో ఉంది. కాగా ఏడు గ్రామాలను విలీనం చేశారు. మున్సిపాలిటీ పరిధి పెరగడంతో కామారెడ్డి అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నప్పటికీ కామారెడ్డిలో ప్రస్తుతం అస్తవ్యస్తంగా మారింది. పట్టించుకునే అధికారుల నిర్లక్ష్యం పెరిగిపోయింది. దీంతో ఆయా కాలనీ సమస్యలు తిష్ట వేస్తున్నాయి. కాగా మున్సిపాలిటీల పాలకవర్గం జనవరి చివరితో ముగిసింది. దాదాపు ఆరు నెలలు పూర్తి అవుతుంది. పాలకవర్గం లేకపోవడంతో అధికారులు శ్రద్ద కూడా తక్కువైంది. దీంతో కామారెడ్డి పట్టణం అస్తవ్యస్తంగా మారి వెక్కరించినట్లు చేస్తుంది.

**- కంపు కొడుతున్న కాలనీలు...!**

కామారెడ్డి మున్సిపాలిటీ లోని 49 వార్డులు ఉండగా ప్రత్యేకాధికారులను వార్డులకు నియమించారు. అయినప్పటికీ సమస్యలు మాత్రం తప్పడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. తమ సమస్యలను పట్టించుకునే వారు కరువయ్యారని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో చిన్న చినుకులు కురిస్తేనే .. చిత్తడిగా మారుతోంది. కాలనీలన్నీ జలమయం అవుతున్నాయి. దీంతో డ్రైనేజీలు ఎక్కడికక్కడ నిండిపోయి దుర్వాసన వెదజల్లు తుందని పేర్కొంటున్నారు. అలాగే ఆయా కాల నీలో తీవ్రమైన తాగునీటి సమస్య తలెత్తుతుంది. ఇదిలా ఉంటే విలీన గ్రామాలు అయిన ఏడు గ్రామాల కాలనీల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని పేర్కొంటున్నారు. వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాల్సిన అధికారులు కాలనీల వైపు కన్నెత్తి చూడక పోవడంతో కూడా ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు.

**- గాడి తప్పిన పాలన...!**

కామారెడ్డి మున్సిపాలిటీ పాలన పూర్తిగా గాడి తప్పుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాల్సిన అధికారులు నామ మాత్రంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే పన్నుల వసూళ్ల పకడ్బందీగా నిర్వహించే అధికారులు కాలనీలో సమస్యలను పరిష్కరించడంలో మాత్రం శ్రద్ధ చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీల సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు అవేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. దీనికి తోడు పట్టణ ప్రణాళిక విభాగంలోనూ పని చేసే టీపీవో, టీపీఎస్ అదికారులకు ఇన్ ఛార్జిగా అదనపు బాద్యతలు ఇవ్వడంతో కూడా సామాన్యుల పట్టణ వాసుల సమస్యలు పరిష్కారం కావడం లేదు. సమస్యలన్నీ కుప్పలుగా పేరుకుపోతున్నాయి.

**- అదికారులకు ఇన్ ఛార్జి బాద్యతలు...**

కామారెడ్డి పట్టణ ప్రధాన విభాగం పట్డణ ప్రణాళిక విభాగం పట్టణంలో నిర్మాణాలు, అనుమతులకు సంబందించిన అనేక ముఖ్యమైన వాటికి వీరు అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. అయినప్పటికీ ఆ అధికారులు మాత్రం పట్ట ణంలో జరుగుతున్న నిర్మాణాలు, అనుమతులపై దృష్టి సారించలేకపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కామారెడ్డి టీపీవోగా పని చేస్తున్న గిరిదర్ కామారెడ్డి టీపీవోతో పాటు దుబ్బాక మున్సిపాలిటీ కి ఇన్ ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. అలాగే టీపీవో కావ్య కూడా హైదరాబాద్ లోని బోడుప్పల్ మున్సిపాలిటీ కి ఇన్ ఛార్జి గా విధులు నిర్వహిస్తున్నారు. టీపీవో మూడు రోజులు కామారెడ్డిలో... మరో మూడు రోజులు దుబ్బాకలో బాద్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే టీపీఎస్ గా కామారెడ్డిలో కొనసాగుతున్న కావ్య ఇక్కడ మూడు రోజులు, మరో మూడు రోజులు బోడుప్పల్ లో విధులు నిర్వహిస్తున్నారు. దీంతో పట్టణ ప్రణాళిక విభాగంలో అంతులేని అవినీతి పేరుకుపోతుందని వాపోతున్నారు. కాగా నిర్మాణాలకు సంబందించిన అనుమతులు, అక్రమ నిర్మాణాలపై పూర్తి స్థాయిలో పట్టు కోల్పోయింది. దీంతో ఇదే అదునుగా చూసుకొని కొందరు అక్రమ నిర్మాణాలు అనుమతులు లేకుండా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే రెవెన్యూ శాఖలో సైతం సరైన దృష్టి సారించకపోవడంతో పట్టణానికి పన్నుల రూపంలో రావాల్సిన వివిద పన్నుల వసూలు కావడం లేదు. ఇదిలా ఉంటే సామాన్యులకు మరో పక్క వివిధ సమస్యలపై కార్యాలయానికి వెళ్లినా అక్కడ ఏ అధికారి పట్టించుకునే పరిస్థితి లేదని పేర్కొంటున్నారు.

**- పట్టణంపై తప్పుతున్న పట్టు..**

కామారెడ్డి పట్టణంలో నిర్మాణాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు పెరిగిపోతున్న అధికారుల పర్యవేక్షణ లోపంతో పట్టు కోల్పోతుంది. పట్టణం లో కనీస సౌకర్యాలు, అభివృద్ధి విషయాలను గమనించాల్సిన అధికారులు అటు వైపు ఎటువంటి ప్రయత్నం చేయడం లేదు. దీంతో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేసినట్లు ఉంటున్నాయి. అయితే అధికారులందరినీ సమన్వయం చేస్తూ పట్టణ అభివృద్ధి కి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు విఫలమవుతున్నారనే ఆరోపణలు మెండుగా విన్పిస్తున్నాయి. ఇప్పట కైనా అధికారులు అప్రమత్తం కాకుంటే మరింత ఇబ్బందులు తప్పేలా లేవు. అయినా కామారెడ్డి మున్సిపాలిటీ పై పట్టు కోల్పోవడంతో పాటు సమస్యలు తీయకుండా మారే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబందిత ఇన్ ఛార్జి అధికారితో పాటు కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉంది. లేకుంటే కామారెడ్డి పట్టణం మరింత అద్వానంగా మారే అవకాశం ఉంది.

# జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

కుడితే మలేరియా మరియు డెంగ్యూ వ్యాధులు వస్తాయని డ్రైనేజిలను శుభ్రపరచాలని, పల్లపు ప్రాంతాలలో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఆయిల్ బాల్స్ వెయ్యాలని, ఫాగింగ్ చేయాలని, ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే గ నిర్వహించ లన్నారు. డోర్ టు డోర్ తిరిగి చెత్తను సేకరించి చెత్తను వేరు చేయాలని అన్నారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, హాస్టళ్ళు, గురుకుల్లాల్లో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించా లన్నారు. గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో పెట్టుకొని హై రిస్క్ ప్రాంతాలైన కామారెడ్డి అర్బన్, దేవునిపల్లి, రామారం మండలంలోని అన్నారం తో పాటు లింగంపేట్, మాచారెడ్డి, నిజాంసాగర్ ప్రాంతాల్లో ముందస్తు డెంగ్యూ నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ వ్యాధి నివారణ పై జిల్లాస్థాయి మరియు అన్ని పీహెచ్ సి స్థాయిలో రాపిడ్ రెస్పాన్స్ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని స్థాయిల ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. త్రాగునీటి సరఫరా పైప్ లైన్లు లీకేజై కలుషితం కాకుండా జాగ్రత్త పడాలన్నారు. అన్ని తాగునీటి ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేయాలన్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణాలు ప్రభుత్వ ప్రతిష్టత్మక కార్యక్రమమని, జిల్లాకు మంజూరైనా ఇండ్ల నిర్మాణం పనులు వేగంగా జాగాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక పరదర్శకంగా చేపట్టాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక జరిగి ఇంకా ఇంటి నిర్మాణానికి మార్కింగ్ కానీ ఇండ్ల మార్కింగ్ వెంటనే చేపట్టాలని అన్నారు. అలాగే చాలా మండలాల్లో ప్రారంభించిన ఇండ్లు రూఫ్ లెవల్ వరకు వచ్చాయని వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పీడీ హౌసింగ్, ఎంపిడిఓలు రెగ్యులర్ గా సమీక్షించాలని ఆదేశించారు. ఉపాధిహామీ కూలీల ప్రతిరోజూ కూలి అధికంగా పొందేలా పనులు చేపట్టాలని అన్నారు. రైతులకు పంట దిగుబడి పెంచేలా ఫామ్ పాండ్ ల నిర్మాణం, ఉద్యనవన తోటల పెంపకం, నీటిగుంతల నిర్మాణం అలాగే నిర్దేశిత లక్ష్యం మేర ఇతర పనులు చేపట్టాలని అన్నారు. భూగర్భలోకి నీరుఇంకి భూగర్భ నీటిమట్టం పెరిగేలా గ్రామాల్లో బోర్ వెల్స్ వద్ద సామూహిక ఇంకుడు గుంతలు, వ్యవసాయ క్షేత్రాలు, ఇండ్లలలో వ్యక్తిగత ఇంకుడుగుంతలు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపీడిఓ లు పర్యవేక్షించాలని అన్నారు. ఈజీఎస్ లో చేపట్టిన గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనాల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో జిల్లాకి నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలన్నారు. మెగా ప్లాంటేషన్ చెయ్యాలని, అవెన్యూ ప్లాంటేషన్, ఇండ్లలో, కార్యాలయలు, సంస్థలలో మొక్కలు నాటాలన్నారు. ప్రతీ మండలంలో ఒక సామాజిక మరుగుదొడ్ల కాంప్లెక్స్ నిర్మించాలన్నారు.స్వయం సహాయక బ్యాంక్ లింకేజీ టార్గెట్ ను నెలలవారి లక్ష్యంతో పూర్తి చేయాలన్నారు. పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ స్టిచ్చింగ్ రెండవ విడుతా ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలన్నారు.బ్యాంక్ లింకేజ్ రుణాలు అందించడం అలాగే వాటి రికవరీ గురించి మరియు స్కూల్ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ పై ఐకేపి సిబ్బందితో ఎంపీడిఓలు, ఏపీఎం లు రివ్యూ చేయాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా జిల్లాలో ఏర్పాటు చేయబోయే 3 పెట్రోల్ బంకుల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడా సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, డిఆర్డిఓ సురేందర్, డీపీఓ, సంభంధిత శాఖల జిల్లా అధికారులు, ఎంపిడిఓలు,. ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## 39వ ఎడిషన్ ఒలంపిక్ డే రన్ 2025 ఆధ్వర్యంలో ర్యాలీ

(మొదటి పేజి తరువాయి)

డీఈఓ రాజు డివై ఎస్ ఓ జగన్నాథం మున్సిపల్ కమిషనర్ రాజేంద్రరెడ్డి మండల రాజు గురువుల శ్రీనివాస్ అథ్లెటిక్స్ అధ్యక్షులు జయపాల్ రెడ్డి టీఎస్ పి ఈ టీ ఎ,టీ జి పి ఈ టీ ఎ అధ్యక్ష కార్యదర్శులు అన్ని క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ క్రీడాకారులు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని పరుగు ప్రారంభించి స్థానిక నిజాంసాగర్ చౌరస్తాలో నుండి కొత్త బస్టాండ్ మీదుగా ఇందిరా గాంధీ స్టేడియం చేరుకొని ఒలంపిక్ రన్ పరుగు ముగించడం జరిగిందని నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులందరూ పాల్గొనడం జరిగిందని వారు తెలిపారు జాతీయస్థాయిలో వివిధ క్రీడాంశము నందు పాల్గొని మెడల్స్ సాధించిన క్రీడాకారులందరినీ సన్మానించడం జరిగింది ఈ పరుగు క్రీడలపై ఆసక్తిని పెంచుతూ ఆరోగ్యములు కాపాడుకొనుటకు అవగాహన అనే ముఖ్య ఉద్దేశంగా ఒలంపిక్ డేరన్ కమిటీ కరీంనగర్ నల్లవేల్లి కరుణాకర్ రెడ్డి కో కన్వీనర్ రంగా వెంకటేశ్వర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కలెక్టర్ వినయ్ కృష్ణరెడ్డిని కలిసిన ఎంపీ ధర్మపురి అరవింద్

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ జిల్లా కలెక్టర్గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వినయ్ కృష్ణరెడ్డి ని, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన భేటీ లో ఎంపీ అరవింద్ నూతన కలెక్టర్ కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా జిల్లా లోని తాజా పరి స్థితులు, ప్రభుత్వ కార్యక్రమాలు అమలు,భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికపై ఇరువురు చర్చించినట్లు తెలుస్తుంది.జిల్లా అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయము ఆవశ్యకతను ఈ భేటీ మరో సారి గుర్తుచేసింది.

## యోగాతో పలుప్రయోజనాలు..

### - సబ్ కలెక్టర్ కిరణ్మయి.

**సూర్య - బాన్సువాడ**



యోగా శారీరిక దృఢత్వానికి, మానసిక స్థిరత్వానికి ఉపయోగపడే అద్భుతమైన సాధన పరమైన జీవన పద్ధతి అని, ఆరోగ్య ప్రయోజ నాలతో పాటు,పలు ప్రయోజనాలు కలుగుతాయని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. భారత ప్రభుత్వం ఆయుష్ మంత్రిత్వ శాఖ రాష్ట్ర ఆయుష్ డైరెక్టర్ ఆదేశాలతో 11వ, అంతర్జాతీయ యోగ దశాబ్ది ఉత్సవ వేడుకలు నిరంతరం జరుగుతున్నాయి, కామారెడ్డి జిల్లా డిస్ట్రిక్ ప్రోగ్రాం మేనేజర్ ఆకుల శ్రీకాంత్ పర్యవేక్షణలో బాన్స్ వాడ ఆయుష్ విభాగం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం అధ్వర్యం లో యోగాచార్య వొట్లం శ్రీనివాస్ గౌడ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.గురువారంబాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో యోగా, సాధన, ఫలితాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ యోగ వల్ల మంచి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయిని, నిత్యం యోగ సాధన వల్ల మేలు కలుగుతుందని తెలియజేశారు యోగ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యమనే మహా భాగ్యాన్ని అనుభవించాలని, ప్రతి ఒకరికి యోగ పట్ల అవగాహన కలిగించే ప్రచారం జరగాలన్నారు.కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అభివృద్ధి అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మున్సిపల్ కమిషనర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నుంచి జొన్నల నిధులు విడుదల

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వ మద్దతు ధర కింద ఉన్న జొన్నల కొనుగోలుకు సంబంధించిన ప్రభుత్వం నుండి మొదటి విడుదల సుమారు 20 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని మార్కెట్ జిల్లా మేనేజర్ మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు వీటిని నేరుగా రైతులు అకౌంట్ లోకి జమ చేయడం జరిగింది మీరేనా విడుదలవారీగా రానున్న వారం రోజుల్లో మిగిలిన డబ్బులు కూడా విడుదల చేయబడును అని రైతులకు తెలియజేస్తున్నారు రైతులు దిగులు చెందాల్సిన పనిలేదు జొన్నల డబ్బులు త్వరలో రైతుల అకౌంట్లోకి పడతాయని ఆయన తెలిపారు.

# స్పెషల్ డ్రైవ్ ద్వారా జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 110 మొబైల్ ఫోన్ల రికవరీ

-బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి పోగొట్టుకున్న మొబైల్ పొందవచ్చు. -ఫోన్ పోయిన,చోరికి గురైనా www.ceir.gov.in లో రిజిస్టర్ చేసుకోవాలి
-మొబైల్ రికవరీలలో రాష్ట్రంలోని జిల్లాలలో కమిషనరేట్లను మినహాయిస్తే, కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానం - జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర వెల్లడి.

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని CEIR ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ రాజా చంద్ర అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో గురువారం రోజున పోగొట్టుకున్న, చోరికి గురైన 110 మొబైల్ ఫోన్లను ( సుమారు 16 లక్షల విలువగల) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరుగుతుంది. అని తెలియజేశారు. ఈ మొబైల్ రికవరీలలో రాష్ట్రంలోని జిల్లాలలో కమిషనరేట్లను మినహాయిస్తే, కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని ఇప్పటివరకు 3263 మొబైల్ ఫోన్లు రికవరీ చేయడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతు ందన్నారు. మొబైల్ పోయిన లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ కు వెళ్ళి దరఖాస్తు ఇవ్వాలి మరియు SIM కార్డ్ బ్లాక్ చేసి అదే నంబరు గల కొత్త SIM తీసుకోవాలి. తద్వారా పోయిన మొబైల్ ఫోన్ల IMEI వివరాలు CEIR వెబ్సైట్ లో బ్లాక్ చేయడం వలన పోగొ ట్టుకున్న మొబైల్ సులభంగా దొరికే అవకాశం ఉన్నది. జిల్లా పోలీసు కార్యాలయ ములో పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక RSI, 10 మంది కానిస్టేబుల్స్ తో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత (10) రోజులలో ఈ టీం అధికారులు 110 ఫోన్ లను రికవరీ చేయడం జరిగింది అన్నా రు. ఈ సంద ర్భంగా 110 మొబైల్ ఫోన్ల రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన టీం సభ్యులు అందరినీ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు. ఇప్పటి వరకు రికవరీ చేసిన ఫోన్ల వివరాలను బాధితులకు తెలిజేయడం జరుగు తుంది. వారు జిల్లా పోలీసు కార్యాలయా నికి వచ్చి RSI బాలరాజ్ గారిని సంప్రదించి (8712686114) ఫోన్ కు సంభంధించిన వివరాలు చూపించి తీసుకొనగలరు.

# కూలిన చెట్లు - పట్టించుకోని అధికారులు

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ నగరంలో వారం రోజుల క్రితం భారీ ఈదురు గాలులకు పలు చోట్ల చెట్లు నేలకొరిగాయి. ఈ క్రమములో రైతు బజారు వెనుక ప్రాంతం లో సైతం ఓ చెట్టు కూలి ఇంటి పై ఒరిగింది. మిగితా చోట్ల చెట్లు తొలిగించిన సిబ్బంది, దీనిని మాత్రం ఇప్పటి వరకు తొలగించలేదు. ఈ ప్రాంతంలో నిత్యం వదుల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగుతుంటాయి. అలాగే స్థాని కుల రాకపోకలు కొనసాగుతుంటాయి. చెట్టును తొలగించక పోవడంతో ఎప్పుడు పడిపోతుందో అని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయం పై అధికారులకు వివరించినా కనీసం పట్టించుకోవడం లేదని వపోతున్నారు. చెట్టుకు అనుకొని విద్యుత్ తీగలు కూడ ఉన్నాయని దింతో చెట్టు మరింత కూలితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే విద్యుత్ శాఖ సిబ్బంది కాని, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు గాని, రైతు బజార్ సిబ్బంది గాని పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. నిత్యం వాహనాలు తిరిగే మార్గంలో ఓ ఇంటిపై చెట్టు కూలి వారం రోజు లు అవుతున్న తమకు సంబంధంలేనట్లే అధికా రులు, సిబ్బంది వ్యవహరి ంచడం ఎంతవరకు సబబని ప్రశ్నిస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి చెట్టును తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ

**సూర్య- బాన్సువాడ రూరల్.**



బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలోని ఎస్సీ వాడలోని ప్రైమరీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు పరిశీలి ంచారు. గురువారం ఆయన పాఠశాలను సందర్శిం చారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు. ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకువరకు విద్యార్థిని,విద్యార్థులకు నోట్ బుక్స్, యూనిఫార్మ్ పంపిణీ చేశారు. విద్యార్థులు క్రమం తప్పకుండా స్కూల్కు హాజరై ఉత్తీర్ణ శాతాన్ని పెంచాలనిసూ చించారు. స్థానిక నాయ కులు దేవేందర్ రెడ్డి పాఠశాలలో టీచర్ల కొరత ఉందని ఎంఈఓ దృష్టికి తీసుకువచ్చారు. డిప్యూటేషన్ పై పాఠశాలలో ఉపాధ్యాయుని నియమిస్తా మన్నారు. పాఠశాల అభివృద్ధికి స్థానిక నాయకులు సహకరించాలని కోరా రు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పెద్ద పట్లోళ్లదేవేందర్ రెడ్డి, బాన్సువాడ మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, బోర్లం ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సాయిరాం,మహాదేవ్, బోర్లం మాజీ ఎంపీటీసీ సభ్యులు మన్నె విట్టల్,బోర్లంమజీద్ కమిటీ మాజీ సదర్ షేక్ మహబూబ్,మాజీ వార్డ్ మెంబర్ ఎర్రోళ్ల సాయిలు,మాజీ వార్డు సభ్యులు మన్నే నాగభూషణం, ఎర్రోళ్ల బాలు ఎస్ఎంసి చైర్మన్ మన్నే నగవ్వ, సూకురు అశోక్, మన్నేబాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు ఐక్యంగా ఉండాలి

**- కాసుల**

**సూర్య-బాన్సువాడ రూరల్**



బాన్సువాడ నియో జకవర్గంలోని ము న్నూరు కాపులు ఐక్యంగా ఉండా లని, సంఘము అభివృద్ధి కి పాటుపడాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల రాజు అన్నారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవ ర్గంలోని బీర్కూరు మండలానికి చెందిన మున్నూరు కాపు అధ్యక్ష కార్యద ర్శులు గురువారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ కాసుల బాలరాజును ఆయన నివాసం లో కలిసి శాలువాతో సత్కరించి సన్మానిం చారు. ఈ సంద ర్భంగా కాసుల బాలరాజు మాట్లాడు తూ మున్నూరు కాపులుఐక్యంగా ఉండా లని ప్రతి గ్రామంలో మున్నూరు కాపు కళ్యాణ మండపాల ఏర్పాటుకు కృషి చేస్తా న్నారు. ప్రభుత్వం ద్వారా రావలసిన నిధులను సద్వినియోగం చేసు కుంటూ అభివృద్ధి చేసుకోవా లన్నారు . జనాభా ప్రాతిపదికన మున్నూరు కాపులు రాష్ట్రంలో ఎక్కువ శాతం ఉన్నప్పటికీ రాజకీయ పరంగా వెనుక బడ్డార న్నారు. మున్నూరు కాపులకు ఏ కష్టం వచ్చినా మీ ముందు ఉండి ఎల్ల వేళలా సహకరిస్తా న్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ ప్రకాష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, మున్నూరు కాపు మండల అధ్యక్షుడు మేకల విటల్, ఆయా గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో చిన్నారునికి గాయాలు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో మండల కేంద్రానికి చెందిన గడ్డమిడి నిద్విత్ నాని (6) ట్యూషన్‌కు వెళ్లొం దుకు సాయంత్రం 6:30 గంటల సమయ ంలో ఇంటి బయటకు వచ్చిన క్రమంలో ఆ చిన్నారి మీద గుంపుగా వీధికుక్కలు చుట్టుముట్టాయి. ఒక్క కుక్క ఆమె కాళ్లపై కరవడం ప్రారంభించగా చిన్నారి భయంతో కేకలు వేయసాగింది. ఈ శబ్దం విన్న తల్లి సంతోష త్వరగా బయటకు వచ్చి కుక్కలను తరిమేందుకు ప్రయత్ని ంచగా, ఆమెపై కూడా కుక్కలు దాడికి యత్నించాయి. ఈ ప్రమాదాన్ని గమనించిన ఓ స్థానిక వ్యక్తి వెంటనే కట్ట లతో వచ్చి కుక్కలను కొట్టి తరిమాడు. చిన్నారి నిద్విత్ నానికి గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ప్రస్తుతం నిద్విత్ ఆరోగ్యం నిలకడగా ఉందని సమాచారం. ఇదే సమయంలో గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా వీధికుక్కలు పెరిగిపోతు ండటంతో ప్రజలు భయంతో జీవిస్తున్నామని, చిన్నారులు, వృద్ధులు రోడ్డు మీదకి రావడానికే భయప డుతున్నామని వాపోయారు. వెంటనే వీధికుక్కల నియంత్రణకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.

# వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ వాహనం బోల్తా

**సూర్య - బాన్సువాడ / నసురుల్లాబాద్**



వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా ప్రమాదం నుంచి బయట పడ్డారు. ఆయన కారు గురువారం ఉదయం అదుపు తప్పి బోల్తా పడింది. కారులో సురేష్ బాబా, ఆయన సన్నిహి తులు , కుమార్, వెంకట్ లు ఉన్నారు. వర్నినుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఆయన కారు ప్రమాదానికి గురైంది. వర్ని మండలం కూనిపూర్ శివారులో ఒక్కసారిగా అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. కారులో ఉన్న ముగ్గురిలో ఇద్ద రికీ స్వల్పగాయాలు అయినట్లు సమాచారం. మార్కెట్ కమిటీ చైర్మన్ కారు ప్రమాదానికి గురవడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళ నకు గురయ్యారు. పలువురు, స్వయంగా,ఫోన్లో ఆయనను పరామర్శించారు.

# సాలూరలో ఇందిరమ్మ ఇళ్ల కోసం నిరుపేద కుటుంబం దీనారావం ప్రభుత్వానికి వినతి

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా సాలూర మండలానికి చెందిన షేక్ నసీమా కుటుంబం, పదేళ్లుగా సొంత ఇంటి కోసం ఎదురు చూస్తూ దీనంగా బతుకుతోంది. షేక్ నసీమా భర్త మరణించిన తర్వాత, ఇద్దరు కొడుకులు, ఒక కూతురితో అద్దె ఇంట్లోనే నివసిస్తూ జీవనం సాగిస్తున్నారు. అత్యంత నిరుపేదల్తెన ఈ కుటుంబం, రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ ఇల్లు గడపడమే కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో, తమకు కూడా ఆ అవకాశం వస్తుందని షేక్ నసీమా ఎంతో ఆశించారు. "ఇందిరమ్మ ఇల్లు అంటే పేదలకు ఆసరా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే చెప్పిన మాటలు తమలో ఎంతో ధైర్యాన్ని నింపాయని ఆమె తెలిపారు. అయితే, సాలూర గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ ప్రక్రియలో తమ పేరు లేకపోవడం, తమ కలలు నెరవేరకపోవడం పట్ల తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. "పదేళ్లుగా అద్దె ఇళ్లలో మగ్గుతున్నాం. సొంత ఇల్లు ఉంటే మాకు ఒక భద్రత ఉంటుంది. పిల్లల భవిష్యత్తు గురించి కూడా ఆందోళన చెందకుండా ఉండగలం" అని షేక్ నసీమా కన్నీళ్లతో మీడియాకు విన్నవించుకున్నారు. తమ దీనస్థితిని అర్థం చేసుకొని, తమ కుటుంబానికి వెంటనే ఇల్లు కేటాయించాలని ఆమె సాలూర గ్రామ పెద్దలను, స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, అలాగే రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

# 100 రోజుల ప్రణాళికలో భాగంగా 7వ వార్డులో పొదల తొలగింపు

-మున్సిపల్ కమిషనర్ మహేష్ తో సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్



**సూర్య ఎల్లారెడ్డి**

పరిశుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యవంతమైన జీవనం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ తో సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా, గురువారం పట్టణంలోని 7వ వార్డ్ పరిధిలో పెరిగిన ముళ్ళ పొదలను జేసీబీ సహా యంతో తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలపై కమిషనర్ మహేష్ కు స్థానికులు పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ వైస్ చైర్మన్ మత్తామాల ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ"పరిశుభ్రమైన పరిసరాలు సీజనల్ వ్యాధులను నిరోధించడమే కాకుండా, దోమల సమస్యను కూడా గణనీయంగా తగ్గిస్తాయి. ప్రతి ఒక్కరూ ఈ బాధ్యతలో భాగస్వాములు కావాలి" అని ప్రజలకు అవగాహన కల్పించారు. 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుక్కల ప్రశాంత్, వాడ్ ఇంచార్జి అంజయ్య, పురపాలక సిబ్బంది, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో సమిష్టిగా పాల్గొని, పరిశుభ్రత పట్ల తమ నిబద్ధతను చాటారు...

# ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఎంపీడీవో

**సూర్య నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం ఉచిత పాఠ్యపుస్తకాలను స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారి పంపిణీ చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం 65 సెట్ లు ఉచిత పాఠ్య పుస్తకాలు రాగా వాటిని మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రాజశేఖర్ రెడ్డి, జెడ్ పీ హెచ్ ఎస్ గోపాల్ పేట్ ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రాంరెడ్డి, కళా శాల లెక్చరర్లు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ లో భాగంగా మొక్కలు నాటిన బిజెపి పట్టణ అధ్యక్షుడు అగల్ దివిటీ రాజేష్

సూర్య ఎల్లారెడ్డి

కేంద్రం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పదకొండు సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు 11 సంవత్సరాల మోడి పాలన సంకల్ప వికసిత్ భారత్ కార్యక్రమం ను ఎల్లారెడ్డి పట్టణ శాఖ, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఎల్లారెడ్డి లోనీ పోస్ట్ ఆఫీస్ఆవరణలో బిజెపి పట్టణ అధ్యక్షుడు అగల్ దివిటి రాజేష్, బిజెపి జిల్లా మహిళా నాయకురాలు మ్యాతరి సుజాత శ్రీనివాస్లు మొక్కలు నాటారు, అనంతరం భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద శక్తి కేంద్రాల ఇంచార్జ్ లు ప్రముక్ లతో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు అగల్ దివిటి రాజేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా 51 కోట్లకు పైగా



ప్రజలకు భీమ కల్పించారు, 15 కోట్లకు పైగా గ్రామీణ కుటుంబాలకు హార్ ఘర్ జల్ యోజన ద్వారా నల్లా కలెక్షన్లు ఇప్పించారు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నాలుగు కోట్లకు పైగా ఇండ్ల నిర్మాణం జరిగిందనీ, ప్రధానమంత్రి సద్విని యోజన ద్వారా 68 లక్షలకు పైగా వీధి వ్యాపారులకు పూచికత్తు లేని రుణాలు ఇవ్వడం జరిగిందని ,ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు 6000 వార్షిక ఆదాయం 3.7 లక్షల కోట్లు పంపిణీ చేశారు, కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా ఏడు కోట్లకు పైగా రైతులకు 10 లక్షల కోట్ల క్రెడిట్ మద్దతు 2014లో 3 నుంచి 2024 లో 24 పెరిగిన మెగా ఫుడ్ పార్కులు, ఇలాంటి మరెన్నో పథకాలు అమలయ్యాయని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మర్రి, బాలకిషన్. మాజీ సర్పంచ్ బత్తిని దేవేందర్ .పట్టణ అధ్యక్షులు అగల్, దివిటి, రాజేష్ .పట్టణ ప్రధాన కార్యదర్శి,కుచులకంటి, శంకర్, శ్రీను. మాజీ పట్టణ అధ్యక్షులు కుచులకంటి, సతీష్, మాజీ,ఎంపిపి నక్క గంగాదర్ .ఉపాధ్యక్షులు, వంగపల్లి, కాశీనాథ్. కార్యదర్శి, అల్లం,పండరి. మహిళా మోర్చ అధ్యక్షురాలు, సుజాత సీనియర్ నాయకులు బాల్ రాజ్ . నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడీ పాలన పోస్టర్ ఆవిష్కరణ

సూర్య,లింగంపేట్



లింగంపేట్ మండలంలోని మోతే గ్రామంలో గురువారం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో 11 సంవత్స రాల మోడీ పాలన పోస్టర్ ఆవిష్కరణ, రచ్చబండ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లా డుతూ కరోనా సమయంలో మోడీ దేశానికి ప్రధానిగా లేకుంటే ఈరోజు భారతదేశం శవాలగుట్టాగా మారేదని అన్నారు. నల్లధనాన్ని వెలికితీసి నోట్ల రద్దుతో దేశాన్ని నాలుగో స్థానం తీసుకెళ్లినటువంటి గొప్ప దేశభక్తి పరదు నరేంద్ర మోడీ అని పేర్కొన్నారు. బహిరి భూమి విషయంలో మహిళలకు ఇంటికో మరుగుదొడ్డి నిర్మించి ఇచ్చిన వ్యక్తి నరేంద్ర మోడీ అన్నారు. ఆప రేషన్ సింధూర్ లాంటి యుద్ధాన్ని సైతం భారతీయ మహిళా ల చేత పాకిస్తాన్ ఉగ్రవాదులను అంత మోదించి మహిళల గొప్పతనాన్ని చాటి చెప్పింది నరేంద్ర మోడీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కరిగే రవీందర్రావు, బిజెపి కార్యనిర్వాహకులు వడ్ల రాంచంద్ర చారి, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు నంద్యాల ఉదయ్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రాజారాం బాలయ్య,మాజీ మండల అధ్యక్షులు మాసుల శ్రీనివాస్,వడ్ల ఎల్లేషం, బీజేవై ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శ్రీకాంత్,ఉపాధ్యక్షుడు కోటగిరి సురేష్ గౌడ్,గొల్ల సాయిలు,దురిశెట్టి రవి,మోతె గ్రామ బిజెపి నాయకులు కొమురయ్య, అశోక్ రావు,కుమ్మరి సాయిలు,మల్లయ్య,భూత అధ్యక్షుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంపోస్ట్ షెడ్ లు పర్యావరణానికి మేలు చేస్తాయి

### - డిపిఓ శ్రీనివాస్

సూర్య- నవీపేట్

కంపోస్ట్ షెడ్ లు పర్యావరణానికి మేలు చేస్తూ, వ్యర్థాలను తగ్గించ డంలో, మట్టిని సారవంతం చే యడంలో సహాయపడతాయని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు



అభంగపట్నం గ్రామంలో గల కంపోస్ట్ షెడ్ లను, నర్సరీలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ మాట్లా డుతూ. కంపోస్ట్ షెడ్ లు పర్యావరణానికి మేలు చేస్తూ, వ్యర్థాలను తగ్గిం చడంలో, మట్టిని సారవంతం చేయడంలో సహాయపడతా యని అన్నారు. ఇండ్ల నుండి తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి. పొడి చెత్తను అమ్మి గ్రామపంచాయతీ కార్యాలయాలకు ఆదాయాన్ని సమకూర్చుకో వాలని, తడి చెత్తతో కంపోస్టును తయారు చేసి మొక్కలకు ఎరు వుల ఉపయోగించాలని అధికారులను ఆదేశించారు. నర్సరీల ద్వారా నిమ్మ, దానిమ్మ, కరివేపాకు లాంటి మొక్కలను వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు సరఫరా చేసి వాటి సంరక్షణకు తగిన జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. ఆయనతోపాటు మండల అభివృద్ధి అధికారి నాగ నాథ్, మండల పంచాయతీ అధికారి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు రవీంద్ర నాయక్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

### - అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

సూర్య- నవీపేట్



గ్రామాలలో రైతులు ఇబ్బ ంది పడకుండా ఉండేందుకు భూ సమస్యలు పరిష్కరిం చడానికే ప్రతి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశామని. ఈ రెవెన్యూ సద స్సులను రైతుల వినియోగిం చుకుని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు నాగేపూర్ గ్రామంలో గల రైతు వేదికలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు గ్రామసభ ను జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పరిశీలించారు. గ్రామాలలో సం వత్సరాల తరబడి పరిష్కారం కానీ భూ సమస్యలను పరిష్కరించడానికి భూభారతి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఈ భూభారతి సదస్సు లను రైతులు వినియోగించుకొని భూ సమస్యలను పరి ష్కరించు కోగలరని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో రెవెన్యూ అధికారుల పనితీరు ప్రశంసనీ యమని వారి సేవలను కొనియాడారు. నవీపేట్, నాగే పూర్ రెవెన్యూ సదస్సులలో మొత్తం 110 దరఖాస్తులు వచ్చినట్లు వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని తాహసిల్దార్ వెంకటరమణ తెలిపారు. ఈ రెవె న్యూ సదస్సులలో ఉప తాహసిల్దార్ రంజిత్ కుమార్ తో పాటు రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



సూర్య,బీర్కూర్

బీర్కూర్ మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామ ప్రాథమికొన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నలత మరియు ఉపాధ్యాయుల సహకారంతో ఎంఈఓ వెంకన్న చేతుల మీదుగా ఒకటవ తరగతి నుండి 5వ తరగతి 100 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఎంఇఓ వెంకన్న మాట్లాడుతూ ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేయడం గొప్ప నిర్ణయం అని అలాగే పేద విద్యార్థు ల కొరకు మరింత మంది ఉపాధ్యాయులు ముందుకు వచ్చి సహాయ సహ కారాలు అందిస్తే విద్యార్థులు ముందుకు సాగుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గ ప్రసాద్, శ్రీధర్, నాగరాజు, హాజీ తదితరులు పాల్గొన్నారు.

## గుండారంలో సీసీ కెమెరాల పై అవగాహన

సూర్య రాజంపేట

రాజంపేట మండలంలోని గుండారం గ్రామంలో గురువారం పోలీసులు అవగాహన కార్యక్రమం ప్రజలలో చైతన్యం కలిగించింది. గ్రామ భద్రతను



మరింత మెరుగుపరిచే లక్ష్యంతో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరాన్ని పోలీసులు వివరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు చిరంజీవి, చరణ్‌లు పాల్గొని గ్రామస్తులతో మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### - పాల్గొన్న వినయ్ కుమార్ రెడ్డి

సూర్య మాక్లూర్

దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి వినయ్ కుమార్



రెడ్డి అన్నారు. ఏఐసీసీ అగ్ర నాయకుడు,ఎంపీ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్,ఎంపీ అనిల్ ఆధ్వ ర్యంలో హైదరాబాద్ గాంధీ భవన్లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులు పరిశీలించిన ఎంపీడీవో

సూర్య, నాగిరెడ్డిపేట్

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదా రులు తాము నిర్మించుకు ంటున్న ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రభాకర్ చారి



అన్నారు. గురువారం మండలంలోని వదలపర్తి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను స్థానిక పంచాయతీ కార్యదర్శి అజీ ముద్దీన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ప్రభాకర్ చారి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలని, ఇండ్ల నిర్మాణాలను నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి అజీమొద్దీన్, లబ్ధిదారులు ఉన్నారు.

## ముగ్గురి అదృశ్య కేసు నమోదు

సూర్య రెంజల్



ముగ్గురు అదృశ్యమైనటువంటి కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే రెంజల్ మం డలంలోని సాటపూర్ గ్రామానికి చెందిన మేఘ వత్ మోహన్ (47), అతని భార్య మేఘవత్ లక్ష్మీ (45), కూతురు మేఘవత్ శిరీష 11 అనే సంవత్సరాలు కలిగిన వారు ఇటీవల తిరుపతి దైవదర్శనానికి ఈనెల14వ తేదీన ఇంటి నుండి బయలుదేరి నిజామాబాద్ నుండి తిరుపతి రైలు లో వెళ్లి నేటి వరకు రాక పోవడంతో కుటుంబీకులైనటువంటి బామ్మర్ది ఇస్లావత్ రవీందర్ ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. వీరి యొక్క వివరాలు, ఆచూకీ తెలిసినట్లయితే రెంజల్ పిఎస్ 8712659782 మరియు ఎస్సై 8712659874 నంబర్లకు సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

సూర్య,లింగంపేట్

లింగంపేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన



వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్, మండల యూత్ అధ్యక్షుడు బుర్ర రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు భాస్కర్ గౌడ్,సాయిరాం,రియాజ్, బాలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

# తాహసిల్దార్ కార్యాలయానికి తరలి వెళ్తున్న భూ బాధితులు

**సూర్య వేల్పూర్**

రాష్ట్రంలో కొలువై ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల యొక్క సమస్యలను పరిష్కరించడానికి భూభారతి అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చి రైతులకు మేలు చేసే విధంగా ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సులు రైతులకు ఉపయోగకరంగా మారిందని చెప్పవచ్చు. వేల్పూర్ మండల కేంద్రంలోని అన్ని గ్రామాల నుండి రైతులు దరఖాస్తులు చేసుకోవడానికి క్యూలు కడుతున్నారు. గత ప్రభుత్వంలో ధరణి పోర్టల్ ప్రవేశపెట్టి రైతుల సమస్యలను చేపట్టడానికి నూతన ఓరవాడిని సృష్టించిన కెసిఆర్ కు 70 శాతం రైతులు నీరాజనాలు పట్టిన సంగతి విధితమే. కానీ గ్రామాల్లోని ఉన్న కట్టుబాట్లు సాంప్రదాయాల ప్రకారం ప్రభుత్వ భూములను కొనుగోలు చేసిన రైతులు తమ పాసుబుక్కులు రాకపోవడంతో తీవ్రమైన ఆందోళనలకు గురయ్యారు. దానికి పరిష్కరించే దిశగా కేసీఆర్ ప్రభుత్వం ప్రయత్నం చేసినప్పటికిని ఫలించలేదు. అయితే ధరణి పథకాన్ని ప్రవేశపెట్టిన అనంతరం ఆమోదయోగ్యం కాదని చాలామంది రుసురసలాడినప్పటికీ పతకం కొనసాగుతూనే వచ్చింది. ధరణి పథకంలో పట్టా నంబర్లలో వ్యత్యాసాలు భూమి ఉండి సర్వేనెంబర్ లేకపోవడం కొన్ని రకరకాల భూములను పాస్ బుక్ లో నమోదు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదేవిధంగా అప్పటినుంచి ఇప్పటివరకు పాస్బుక్ రాని రైతులు రైతు భరోసా డబ్బులను నష్టపోయామని మొరపెట్టుకున్నారు.





కానీ ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నప్పటికిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నియమ నిబంధనలు రైతులకు మేలు చేకూరే విధంగా ఉన్నాయా అనేది సంక్లిష్టమైన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం దరఖాస్తు స్వీకరిస్తున్న అధికారులు పాసుబుక్కుల్లో కొన్ని అవకతవకలను సాదా బైనామాలను పరిష్కరించే దిశగా స్వీకరిస్తున్న మాట వాస్తవమే అయినప్పటికీ గ్రామాల్లోని క్షేత్రస్థాయిలో కి వెళ్లి వాస్తవ స్థితిగతులను తెలుసుకొని ప్రభుత్వ భూములను కొనుగోలు చేసిన వ్యక్తులకు కూడా పాసుబుక్కులను జారీ చేస్తే లాభదాయకంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. భూభారతి పథకం ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్టి భూ చట్టాన్ని నిరంతరాయగా కొనసాగించడం అనేది సంతోషదాయకమైన విషయం. భూ భారతి అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చి రైతులకు ఆమోదయోగంగా ఏ విధంగా ఏర్పాటు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాట వాస్తవం అయినప్పటికిని క్షేత్రస్థాయిలో దీని యొక్క ఫలితం ఏ విధంగా ఉంటుందో అనేది రైతులకు ఇప్పటికీ సందేహంగానే ఉంది. గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఎక్కువ స్థాయిలో సాదా బైనామాలే దరఖాస్తులుగా రావడం అలాగే కొంత మంది గతంలో కొనుగోలు చేసిన భూములను తమకు నమోదు చేయాలని దరఖాస్తులను అందించినప్పటికీ పరిష్కరించే విధంగా ముందుకు వెళుతుందా అనేది రైతులకు అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయింది. ధరణి ప్రవేశపెట్టిన అనంతరం 70 శాతం మంది రైతులకు పాస్బుక్కులు అందజేసినప్పటికీ 30 శాతం మందికి పాసుబుక్కులను అందజేయడానికి గత ప్రభుత్వం ప్రయత్నాలు చేసినప్పటికిని ప్రయత్నం విఫలమైంది. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తామని ఏకంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి మార్పులు చేర్పులు చేస్తామని చెప్పిన మాటలు ఆమోద యోగ్యం అవుతాయా లేదా నీటి మూటలు అవుతాయా అనేది సందేహంగా మారింది. క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు లేకపోవడం రైతులకు రెవెన్యూ వ్యవస్థకు అనుసంధానం లేకపోవడం పెద్ద సమస్యగా వచ్చి పడింది. అదేవిధంగా మళ్ళీ క్షేత్రస్థాయిలో జిపిఓల నియమించి మళ్లీ వ్యవస్థను పునరుద్ధిస్తామని ప్రయత్నాలు చేస్తున్న ప్రభుత్వం మళ్లీ దాన్ని పెండింగ్ ఉంచడం వల్ల రైతులకు సమస్యలు ఎక్కువవుతున్నాయి. గ్రామా ల్లోని అసైన్డ్ భూము లను ఎప్పటికప్పుడు కొను గోలు మార్పిడి అయి నప్పటికీ దాన్ని మార్చే అవకాశం చట్టంలో లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్న విషయం అందరికీ తెలిసిన విష యమే అయినా కొందరు రెవెన్యూ పెద్దలు ఇట్టి పట్టా మార్పులను చేయడానికి సరైన రుసుమును తీసుకొని ఇట్టి పథకాన్ని నిరంతరాయంగా కొనసాగించాలని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం పట్టా భూము లు పది నిమిషాల్లో రిజిస్ట్రేషన్ అవుతూ రైతుకు ఉపయోగకరంగా ఉన్న మాట వాస్తవమే అయినా ప్రభుత్వ భూములు అసైన్డ్ భూములు కొనుగోలు చేస్తున్న వ్యక్తులకు కూడా తగిన రుసుము తీసు కొని చేయవలసిన బాధ్యత ప్రభుత్వపై ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి

**- డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్**

**సూర్య- బిక్కనూర్**



ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలని, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేందర్ చెప్పారు. గురువారం మం డలంలోని స్థానిక బి టి ఎస్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని దక్షిణ ప్రాంగణ ంలో రూప్ టాప్,నీటి గుంతలు పనులను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ ప్రాంగణంలో భూగ ర్భ జలాలను సద్వినియోగం చేసుకోవడానికి కోసం ఎన్ఆర్ఈజీఎస్ సహకారంతో పను లను చేపట్టినట్లు ఆయన వివరించారు.రాబోయే వన ఉత్సవంలో కార్యక్రమంలో దక్షిణ ప్రాంగణంలో వివిధ రకాల మొక్కల ను నాటడానికి ప్రణా ళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ ప్రాంగణ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, ఏపీవో రాధిక, టెక్నికల్ అసిస్టెంట్ తిరుపతి, లక్ష్మీ నారాయణ అధ్యాపకు లు డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ ప్రతిజ్ఞ, హాస్టల్ వార్డెన్ డాక్టర్ యాలాద్రి, డాక్టర్ నారాయణ పాల్గొన్నారు

# ఆత్మీయ సన్మాన సభకు వికలాంగులు

**సూర్య -నవీపేట్**




ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మన్యశ్రీ మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా వి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో నాగోల్ శుభం గార్డెన్ ఫంక్షన్ హాల్ హైదరాబాద్ లో అట్టడుగున ఉన్న వికలాంగులను గుర్తించి వారికి రావలసిన హక్కులను మరియు పింఛన్ పెంపు గురించి వికలాంగుల తరఫున పోరాడిన యోధుడు మందకృష్ణ మాదిగ కొరకు ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మాన సభను విజయవంతం చేయడానికి మండలం నుండి వికలాంగులు గురువారం భారీగా తరలి వెళ్లారు. ఆత్మీయ సభకు బయలుదేరిన వారిలో వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు భయ్యా సతీష్ కుమార్, ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్, విహెచ్పిఎస్ నాయకులు సంతోష్, వీరప్ప, పంతులు, జమాలుద్దీన్, యాదయ్య, సాయమ్మ, లత, సునీత, లావణ్య, నర్సమ్మ, అమీనా బేగం తదితరులు ఉన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య మాక్లూర్**



మండలంలోని కొత్త పల్లి గ్రామంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు ఒకరికొకరు తినిపించుకున్నారు. స్వీట్లు పంచి పెట్టారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.గ్రామంలో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,విండో ఛైర్మెన్ అశోక్,మండల ప్రెసిడెంట్ రవి ప్రకాష్,విండో డైరెక్టర్లు దయాకర్ రావు,ప్రసాద్,కాంగ్రెస్ నాయకులు భరత్,విఠల్,శ్రీనివాస్,బాబీ,పోశెట్టి, చిన్నాయ్య, షబ్బీర్, బోజన్న, అరుణ్,మోహన్,శ్రీనివాస్,కాశీరాం,కాంగ్రెస్ కార్యకర్తలు,పాల్గొన్నారు.

# శాసనసభ ఎన్నికల ఫలితాలు పునరావృతం కావాలి

**- మాజీ ఎమ్మెల్యే అరుణతార**

**సూర్య- బిక్కనూర్**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికల ఫలితాలు పునరావృత్తం చేయాలని, మాజీ ఎమ్మెల్యే, బిజెపి మాజీ అధ్యక్షురాలు అరుణతార పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని జంగంపల్లి లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్, ప్రధాన కార్యదర్శి అత్తిలి తిరుమలేష్, నాయకులు మీసాల ప్రవీణ్ గౌడ్ పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తనిఖీలు నిర్వహించిన తెలంగాణ స్టేట్ కమిషనర్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ మెంబర్ ప్రేమలత అగర్వాల్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో గురువారం రోజున తెలంగాణ స్టేట్ కమిషనర్ చైల్డ్ ప్రొటెక్షన్ చైల్డ్ రైట్స్ మెంబర్ ప్రేమలత అగర్వాల్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్లలో పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. గర్భిణీలకు బాలింతలకు అందించే సర్వీసెస్ గురించి తెలుసుకున్నారు పిల్లలతో మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోకూడదని చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆమె అన్నారు. ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్న కమిషనర్ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు కమిషన్ జిల్లాలో పిల్లల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని శ్రీమతి ప్రమీల చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ స్వర్ణలత సూపర్నెంట్ అరుణ్ భాస్కర్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ స్రవంతి వారితో పాటు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలుర గురుకుల పాఠశాలలో క్రీడా పోటీల ను తిలకించిన విద్యాధికారి

**- లింగాపురం రాజులు**

**సూర్య ఎల్లారెడ్డి**



రాష్ట్రంలో క్రీడా పాఠశాలల లో 4వ తరగతి బాల బాలికలకు ఎంపిక కొరకై ఎల్లారెడ్డి బాలుర గురుకుల పాఠశాల లో మండల స్థాయి క్రీడ పోటీల ఏంపికలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించగా, గురు వారం జరిగిన ఎంపిక ప్రక్రియ లో 8 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థు లను జిల్లా స్థాయి కి ఎంపిక చేసినట్లు మండల విద్యాధి కారి లింగపురం రాజులు తెలిపారు. ఎంపిక కార్యక్రమంలో మండల వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

# దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ పొడిగింపు

**- డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



డిగ్రీ ప్రవేశాలు 19న చివరి రోజు కాగా ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సుల్లో విద్యార్థులు ముమ్మరంగా ప్రవేశాలకు ఉత్సాహంగా పాల్గొని రిజిస్ట్రే షన్ చేసుకున్నారు. డిగ్రీ కళాశాల లో ప్రవేశాల కోసం నిర్వహించే దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ మూడవ దశ ఈరోజు 19వ తారీఖు చివరి రోజు ఉండగా దీనిని ఈనెల 25వ తారీకు వరకు పొడిగించినట్లు ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల కామారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజ య్ కుమార్ తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని కోరారు.

# రాబోయే రోజుల్లో భారత్ ను విశ్వ గురువుగా చేయడమే మోడీ లక్ష్యం

**- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి**

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**



భారతదేశాన్ని విశ్వ గురు వుగా చేయడమే ప్రధాని మోదీ లక్ష్యమని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. గురువారం కామారెడ్డి నియోజకవర్గంలోని బిబిపేట్ దోమకొండ బిక్కనూ ర్ రాజంపేట మండలాల్లోని పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. అనంతరం భిక్కనూరు మండలం జంగంపల్లిలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానిగా బాధ్యత లు స్వీకరించి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వికసిత భారత సంకల్ప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ బిజెపి జిల్లా అధ్యక్షులు అరుణతార ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటిన అనం తరం మాట్లాడారు.ఈ సందర్భంగా అరుణా తార మాట్లాడుతూ నరేంద్ర మోదీ గత 11 సంవత్సరాలుగా అనేక విజయా లు సాధించడం జరిగిం దని ఆర్థికంగా, సాంస్కృతికంగా, దౌత్య పరంగా, అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపించడంలో నరేంద్ర మోదీ విజయ ం సాధించారని అన్నా రు. పల్లె నుండి పట్నం వరకు, గల్లి నుండి డిల్లీ వర కు జరిగిన ప్రతి అభివృద్ధి పనిలో కేంద్ర ప్రభుత్వ వాట ఉందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గంలో బీజేపీ తిరు గులేని మెజారిటీ సాధించిందనీ, అదే స్ఫూర్తితో వచ్చే స్థానిక ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, బిక్కనూరు మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.